క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో బడిబాట కార్యక్రమాన్ని కలెక్టర్ ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కలెక్టర్‌ను బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మల్లేష్, బాలయ్య, మదన్‌మోహన్‌రావు, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్‌కు చెందిన అర్జున్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.3 వేలతో పాటు 50 కేజీల బియ్యాన్ని బుధవారం బీఆర్‌ఎస్ నాయకుడు సురేష్‌గౌడ్ అందజేశారు. గణేష్, సురేష్, రుక్కుద్దీన్, దేవయ్య, పరుషరాములు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే ప్లాస్టిక్ నిషేధం సాధ్యం



అమ్రాబాద్: అందరి సహకారంతోనే ప్లాస్టిక్ నిషేధం సాధ్యమవుతుందని డిప్యూటీ రేంజర్ రఫియోద్దిన్ అన్నారు. బుధవారం పదరలో అటవీశాఖ అధికారులు పలు నోటీస్‌లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత అడవిగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టును తీర్చిదిద్దాలని రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ, కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు అందజేశామన్నారు. జూలై ఒకటి నుంచి అమలులోకి వస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓ హన్మంతు, శారద, జోత్స్న, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు



అచ్చంపేట రూరల్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని 20వ వార్డులో 15ఫీట్ల రోడ్డును ఆక్రమించి సెప్టిక్ ట్యాంకు గుంతను ఏర్పాటు చేయడంతో మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. వార్డులోని ప్రజలు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకుని గుంతలను జేసీబీ సాయంతో పూడ్చివేశారు.

ఉపాధ్యాయులే అధికంగా హాజరు



అచ్చంపేట రూరల్: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే అధికంగా హాజరయ్యారు. కొన్ని పాఠశాలలో పదుల సంఖ్యలో విద్యార్థులు కన్పించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విద్యార్థులు పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

వంగూరు: మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బుధవారం సామాజిక తనిఖీ ప్రారంభించారు. దాదాపుగా రూ.4.25 కోట్ల పనులను ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టినట్లు ఎంపీడీఓ విజయభాస్కర్ తెలిపారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విత్తన నమూనాల సేకరణ

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన వెంకటసాయి ఏజెన్సీస్, వీరభద్ర సీడ్స్, మల్లికార్జున సీడ్స్, మండల కేంద్రంలోని వాసవీ ఏజెన్సీస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి పత్తి, మొక్కజొన్న, వరి, జమ్ము వంటి విత్తనాలను బుధవారం ఏఓ నీతి సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటలో పరీక్షా కేంద్రంలో నాణ్యత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు.



కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



వెల్దండ మండలం మర్రిగుంతతండాలో ..



తిమ్మాజిపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో..



సోమశిలలో



అమ్రాబాద్‌లో..

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



అచ్చంపేటలో విద్యార్థినులకు పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కల్వకుర్తిరూరల్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పంజుగూలలో బడిబాటలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. బాలబాలికలు బడి బయట ఉండొద్దని ప్రతిఒక్కరు పాఠశాలలో చేరాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజిసింగ్, ఎంపీపీ మనోహర, ఎంపీడీఓ వెంకటరాములు, ఎంఈఓ బాసునాయక్, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఆనంద్, కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి

అచ్చంపేట రూరల్: పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని టంగాపూర్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆయన ఉచిత పుస్తకాలు, యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, నోడల్ ఆఫీసర్ జీవన్‌కుమార్, ఉపాధ్యాయులు గణేష్, శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బల్మూర్: పుస్తకం విలువ వెలకట్టలేనిదని ప్రతి విద్యార్థి జీవిత పురోగతికి దారి చూపుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బడిబాటలో భాగంగా మండలంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఎంపీపీ అరుణ, ఎంఈఓ రామారావు, జీహెచ్‌ఎం విష్ణుమూర్తి, ఎంపీడీఓ భాస్కర్, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని గాంధీ హైస్కూల్‌లో పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. గాంధీ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలు, ఒక జత దుస్తులను అందజేశారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ఎంపీడీఓ లక్ష్మీదేవి పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ప్రభుత్వం అందించే పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ లీలావతి, ఏపీఎం శ్రీహరి, పాఠశాల చైర్మన్ నూర్జహాన్, ఉపాధ్యాయులు సత్యనారాయణశెట్టి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- కొల్లాపూర్ మండలంలోని సోమశిల, ఎన్మన్‌బెట్ల గ్రామాల్లో ఎంపీపీ రజిత, అమ్రాబాద్ మండల కేంద్రంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు యూనిఫాంను ఎంఈఓ బాలకిషన్ అందజేశారు.
- పెద్దకొత్తపల్లి మొదటిరోజు 10 శాతం మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయినట్లు మండల విద్యాధికారి చంద్రుడు తెలిపారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.
- కోడేరులో కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణయ్య, లింగాల మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో హెచ్‌ఎం శేఖర్ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు.

విద్యార్థులకు అపూర్వ స్వాగతం

- కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అపూర్వ స్వాగతం పలికారు. పాఠశాలను మామిడి తోరణాలు, రంగురంగుల కాగితాలతో అలంకరించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేకర్, ఉపాధ్యాయులు మహేశ్వరి, వెంకటేష్, మహేశ్వరం, నెహ్రూప్రసాద్, నైయిముద్దీన్ పాల్గొన్నారు.
- అమ్రాబాద్ మండలంలో మొదటిరోజు పాఠశాలలకు పదిశాతం మాత్రమే విద్యార్థులు హాజరయ్యారు.
- తాడూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పాఠశాలలను శుభ్రం చేయడంతో పాటు పరిసరాల శుభ్రం చేశారు.
- కల్వకుర్తి మున్సిపాలిటీలోని బలరాంనగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సత్యం హాజరయ్యారు.
- పెంట్లవెల్లిలో బడిబాటలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్‌లో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించారు.



పంజుగూలలో విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తాడూరు పాఠశాలలో గంట కొడుతూ..



లింగాలలో



కల్వకుర్తిలో విద్యార్థులతో హెచ్‌ఎం చంద్రశేఖర్



కొల్లాపూర్‌లో

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు




హాజరైన జిల్లా అధికారి షఫీయోద్దీన్

లింగాల: పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని జిల్లా లేబర్ ఆఫీసర్ షఫీయోద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీఓ అధికారి వేణుగోపాల్, హెచ్‌ఎం శేఖర్, కోనేరు సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రీనివాసులు, జాకీర్ ఉస్సేన్, చైల్డ్ లైన్ ప్రమీల, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: బాలకార్మిక వ్యవస్థను అరికడదామని హెచ్‌ఎం లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరిత్యా నేరమన్నారు. బడిఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్ ఉన్నారు.

అర్హులందరికీ జీరో బిల్లులు ఇవ్వాలి

తెలకపల్లి: అర్హులందరికి జీరో బిల్లులు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికి ఉచిత కరెంట్ బిల్లులు ఇవ్వాలన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ హామీని అన్ని చోట్ల అమలు కావడం లేదని విమర్శించారు. కొందరికే జీరో బిల్లులు ఇస్తున్నారని మిగతావారికి అధిక మొత్తంలో బిల్లులు వేస్తున్నారని ఆరోపించారు. ఉచిత కరెంట్ బిల్లులు ఇవ్వకపోతే విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, కార్యదర్శి వర్గ సభ్యులు గోపస్ లక్ష్మన్, సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, కమిటీ సభ్యులు రామకృష్ణ, జగదీష్ బాబు, కొంగరి కాశన్న, గోరటి కాశన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ శ్రీనివాసులు

మద్యం డిపో ఎదుట నిరుద్యోగుల నిరసన



బిజినేపల్లి: తిమ్మాజిపేట మండల కేంద్రంలోని మద్యం డిపోలో పని చేయడానికి తమకు అవకాశం కల్పించాలని బుధవారం నిరుద్యోగులు నిరసన చేపట్టారు. డిపోలో 70 మంది వరకు హమాలీలు పని చేస్తున్నారు. మరికొంత మందిని హమాలీలను అవకాశం కల్పిస్తామని డిపో అధికారులు గతంలో హామీ ఇచ్చారు. కాని ఇప్పటి వరకు ఏ ఒక్కరిని కూడా తీసుకోకపోవడంతో తిమ్మాజీపేటకు చెందిన కొందరు నిరుద్యోగులు బుధవారం ఉదయం డిపో వద్ద నిరసనకు దిగారు. రోజువారిగా అందులో పని చేయడానికి వచ్చిన హమాలీలతో వాగ్వాదానికి దిగారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు విధులు నిర్వర్తించొద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శాంతింపజేశారు. సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు.

మిల్లర్లు నిబంధనలు ఉల్లంఘించొద్దు



చారకొండ: మిలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులు నడింపించాలని తహసీల్దార్ కేసీ ప్రమీల సూచించారు. బుధవారం మండల కేంద్రంలో రైస్ మిల్లులు, జూపల్లి శివారులో ఉన్న పారబాయిల్డ్ మిల్లులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత 2021, 22, 23 సంవత్సరాల వానాకాలం, యాసంగి సంబంధించిన వరిధాన్య నిల్వలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణ తదితర వాటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మిల్ యాజమాన్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. మిల్లులో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఆర్ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సాగు విధానంపై అవగాహన



లింగాల: భూమిలో సరైన పదును ఉన్నప్పుడే విత్తనాలను వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాలో ఆయన పర్యటించారు. రైతులు విత్తనాలు వేస్తున్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు విధానంపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముందుగా పొలంలో సరైన పదును ఉందా లేదా అనే దానిని గమనించాలని సూచించారు. వర్షాలకు పొలం బాగా తడిసి బురద ఉన్న సమయంలో విత్తనాలను వేయవద్దని కోరారు.

ఫర్టిలైజర్ దుకాణాల ఆకస్మిక తనఖీ

మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఏఓ నాగార్జునరెడ్డి బుధవారం ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల నిల్వ, పంపిణీ రికార్డులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం విక్రయించాలని డీలర్లకు సూచించారు.

అధికారుల నిర్లక్ష్యం తగదు

కొల్లాపూర్: విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం అయ్యారని బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ ఆరోపించారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నార్లాపూర్ ఎస్సీ కాలనీలో పాతిన విద్యుత్ స్తంభాలకు తీగలు ఏర్పాటుచేయాలని ఏప్రిల్ 19 వతేదీన ఏఈకి వినతి పత్రం ఇచ్చామని గుర్తు చేశారు. అధికారులు ఇప్పటికైనా ప్రజా సమస్యలపై స్పందించాలని కోరారు.

త్వరగా సర్వేను పూర్తిచేయాలి



గౌరారంలో సర్వే చేస్తున్న ఎంపీడీఓ కృష్ణయ్య

తెలకపల్లి: మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ సర్వేను త్వరగా పూర్తిచేయాలని కార్యదర్శులకు ఎంపీడీఓ కృష్ణయ్య ఆదేశించారు. బుధవారం గౌరారం, నడిగడ్డ, తాళ్లపల్లి, కార్వంగా గ్రామాలను ఆయన సందర్శించి సర్వేలను పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలు నమోదు ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. నడిగడ్డలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గురించి హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. తాళ్లపల్లిలో క్రమం తప్పకుండ పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామాల్లో తాగునీరు అందించాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా తాళ్లపల్లితో పాటు నడిగడ్డలో నర్సరీలను సందర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది గిరి తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలరాజు

కోడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూమాంత్రంగా సాగింది. సమావేశానికి 22 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉండగా 13 శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. తొమ్మిది శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు తీర్మానం చేశారు. ఆయా గ్రామాల ఎంపీటీసీలు శ్రీనివాసురావు, గడ్డం నరసింహ, శ్యామల, బాలయ్యలు గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం, విద్యా, విద్యుత్ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ముందుగా ఏఓ శ్రీరామ్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ పంటలకు రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలరాజు మాట్లాడుతూ మండలంలో మిషన్ భగీరథ కింద ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో మాత్రం పనులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలోనే పూర్తి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసురావు, కంప్యూటర్ ఆపరేటర్ నాగేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి

వెల్దండ: కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని జిల్లా అంబుడ్స్‌పర్సన్ జంగయ్య సూచించారు. బుధవారం మండలంలోని చెర్కూర్‌లో ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కూలీలు చేస్తున్న పనుల వద్ద మస్టర్‌లో సంతకాలు చేసి ప్రతివారం మస్టర్‌ను కంప్యూటర్‌లో నమోదు చేయించాలన్నారు. నిర్లక్ష్యం వహించన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పనులపై, కూలీ డబ్బులపై అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామంలో పోస్టాఫీసుల్లో బిల్లులు ఇవ్వడం లేదని కూలీలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, కార్యదర్శి రూప్‌సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

మద్దిమడుగులో ఎంపీ, ఎమ్మెల్యే పూజలు



మద్దిమడుగులో ఎంపీ మల్లురవి పూజలు

అమ్రాబాద్: పదర మండలం మద్దిమడుగులో వెలిసిన పబ్బతి ఆంజనేయస్వామిని బుధవారం నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ వేర్వేరుగా దర్శనం చేసుకున్నారు. అంతకుముందు అర్చకులు, ఆలయ అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతంపలికి శేషవస్త్రాలు అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

పదర మండలం మారుమూల ప్రాంతంలో ఉన్న వ్యవసాయ పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వారి వెంట నాయకులు రాములు కుందమల్లికార్జున్, ఇందిరాశోభ, అచ్చిరెడ్డి, రామలింగయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

ఎంపీ మల్లు రవికి సన్మానం

మన్ననూర్: మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఎంపీ మల్లు రవి బుధవారం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తిరుగుప్రయాణంలో మన్ననూరు వద్ద ఐఎన్‌టీయూసీ విద్యుత్ సిబ్బంది మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సన్మానించారు. లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీధరాచారి, శేఖర్‌గౌడ్, నిరంజన్, ఆనంద్, సీతారాం, బాలస్వామి ఉన్నారు.